# పుడమి తల్లికి పూల శోభ

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురం

రామగిరి, అక్టోబర్ 22 : పుడమి తల్లి పూల శోభతో పులకరించింది. 9 రోజుల బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు పెద్ద బతుకమ్మను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబురాలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వైభవోపేతంగా జరిగాయి. వాడవాడనా ఆడబిడ్డల బతుకమ్మ పాటలతో హోరెత్తాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు రాత్రి పొద్దుపోయే దాకా ఆడిపాడగా పల్లె, పట్నం హరివిల్లులా మారింది. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా. మమ్ములందరినీ చల్లంగా చూడు.. వచ్చే ఏడాది మళ్లీ రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. దీంతో 9 రోజుల బతుకమ్మ సంబురాలు ముగిశాయి.



సూర్యాపేట క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మలతో మంత్రి సతీమణి సునీత, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మహిళలు



సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సూర్యాపేట పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో మహిళలతో సెల్ఫీ తీసుకుంటున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు







నూతనకల్ మండల కేంద్రంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు





అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వ గ్రామంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



నేరేడుచర్లలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు



సూర్యాపేటలో వాయినం ఇచ్చి పుచ్చుకుంటున్న మహిళలు







తుంగతుర్తి మండలం తూర్పుగూడెంలో బతుకమ్మతో వస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దీపిక



సూర్యాపేటలో బతుకమ్మలతో యువతులు



నాగారం మండలం ఈటూరులో బతుకమ్మ వేడుకల్లో మహిళలు



ఆత్మకూర్(ఎస్) : ఏపూర్‌లో కోలాటం ఆడుతూ బతుకమ్మలతో వస్తున్న మహిళలు



సూర్యాపేట పట్టణంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు